
నమస్తే తెలంగాణ
తెలంగాణ జైత్రయాత్ర 2023
హైదరాబాద్ | గురువారం 9 నవంబర్ 2023 www.ntnews.com

### దటీజ్ తెలంగాణ

సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు 2018లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చీఫ్‌మినిస్టర్ షెడ్యూల్డ్ ట్రైబ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ స్కీమ్ (సీఎంఎస్టీఈఐ) పథకం ద్వారా 500 మంది పారిశ్రామికవేత్తలు లబ్ధిపొందారు. వివిధ కంపెనీలు నెలకొల్పి అనేక మందికి ఉపాధిని కల్పిస్తున్నారు.



సంక్షేమం

పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెండ్లిళ్లకు ఆర్థిక సాయాన్ని అందించి ఆదుకునేందుకు కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా ఇప్పటివరకూ 11,86,523 మంది లబ్ధి పొందారు. ఒక్కొక్క లబ్ధిదారుకు రూ. 1,00,116 చెల్లించారు.

కల్యాణ లక్ష్మి

పథకం ప్రారంభం
2014
లబ్ధిదారులు
11,86,523

# సెంటిమెంటే గెలుపు మంత్రం

## నామినేషన్ వేస్తాం.. ప్రత్యర్థులను పడగొడతాం

- నేతలకు ఆనవాయితీగా మారిన సెంటిమెంట్లు
- ఫాలో అయితే విజయం పక్కా
- కోనాయిపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం తర్వాతనే సీఎం కేసీఆర్ నామినేషన్
- అచ్చొచ్చిన కారులో వెళ్తున్న పోచారం
- ప్రజల సాక్షిగా నామినేషన్ పత్రాలపై పద్మాదేవేందర్ రెడ్డి సంతకం

*బ్యాటింగ్‌కు వెళ్లేముందు తన ఎడమ కాలికి మొదట ప్యాడ్ కట్టుకోవడం క్రికెట్ దేవుడు, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ సెంటిమెంట్. తన తండ్రి ఇచ్చిన పవిత్ర దారం తనతో పాటు ఉంటేనే బాగా ఆడగలనని క్రికెట్ రారాజు, కింగ్ కోహ్లీ నమ్మకం. జెర్సీపై నంబర్ లేకుండా ఉంటేనే బౌలర్లను చిత్తు చేయగలనని నజాఫ్‌గఢ్ నవాబ్, విధ్వంసక ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్ నమ్ముతాడు. అవే వారికి సెంటిమెంట్లుగా మారాయి. 'క్రికెట్ మ్యాచ్‌లో బరిలోకి దిగే మీకేనా?' ఎన్నికల పోరులో నిలిచే మాకూ కొన్ని సెంటిమెంట్లు ఉన్నాయంటున్నారు మన నేతలు. తామూ సెంటిమెంట్ ఫాలో అయ్యాకే కదన రంగంలోకి దిగుతామని వారు చెబుతున్నారు.*

నామినేషన్ పత్రాలు దాఖలు చేశాకే ఎన్నికల పోరు ఆరంభమవుతుంది. నేతల తలరాతలను డిసైడ్ చేసే నామినేషన్‌ను సాదాసీదాగా వేస్తే ఎలా? గుడులు.. గోపురాలకు వెళ్లడం.. పూజలు చేయడం.. తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకోవడం.. ర్యాలీలు.. ఆ తర్వాత నామినేషన్‌ను దాఖలు చేయడం కామనే. కానీ కొంతమంది నేతలు అందరికీ భిన్నంగా.. అనాదిగా కొన్ని సెంటిమెంట్లను నమ్ముతున్నారు. వాటిని ఫాలో అయ్యాకే తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్నారు. అందులో మన ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఉన్నారు.

### సర్వమత ప్రార్థనలు చేశాకే..

'సబ్‌కా మాలిక్ ఏక్ హై' అని నమ్మే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాశ్‌గౌడ్ నామినేషన్ వేసే ముందు సర్వమత ప్రార్థనలు చేస్తారు. నామినేషన్ ముందురోజు జహంగీర్ పీర్ దర్గాను దర్శించుకొని పూజలు చేస్తారు. నామినేషన్ రోజు మైలార్‌దేవ్‌పల్లిలోని దుర్గామాతను దర్శించుకుంటారు. అనంతరం తన స్వగృహంలో సర్వమత ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ సెంటిమెంట్‌ను పాటించే 2009, 2014, 2018 ఎన్నికల్లోనూ విజయకేతనం ఎగురవేశారు. తాజా ఎన్నికల్లో ఈనెల 10న నామినేషన్ దాఖలు చేయనున్న ఆయన ఇదే సెంటిమెంట్‌ను పాటించి మరోసారి అసెంబ్లీలో అడుగుపెడతానని ఘంటాపథంగా చెబుతున్నారు.



కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం సీఎం కేసీఆర్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న అర్చకులు

### కోనాయిపల్లి వెళ్లొచ్చాకే...

హుస్నాబాద్‌లో మొదటి బహిరంగ సభ నిర్వహించిన తర్వాతనే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టడం సీఎం కేసీఆర్‌కు ఆనవాయితీ. అక్కడ మీటింగ్ అయ్యాకే ఆయన రాష్ట్రమంతా పర్యటిస్తారు. 2014, 2018ల్లో అక్కడి నుంచే సమర శంఖం పూరించారు. ఈ ఏడాది కూడా అక్కడే మొదటి సభ పెట్టారు. అలాగే సిద్దిపేట జిల్లా.. నంగునూరు మండలం.. కోనాయిపల్లిలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శనం చేసుకున్నాకే కేసీఆర్ నామినేషన్ దాఖలు చేస్తారు. రాజకీయం జీవితం ప్రారంభించిన నాటి నుంచే ఆయన ఈ సెంటిమెంట్‌ను ఫాలో అవుతున్నారు. కోనాయిపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆశీస్సులతోనే ఆయన 1985 నుంచి 2018 వరకు సాధారణ, ఉప ఎన్నికలు.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో విజయఢంకా మోగించారు. తాజా ఎన్నికల్లో గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి కూడా బరిలోకి దిగుతున్న ఆయన ఈనెల 9న రెండుచోట్ల నామినేషన్లను దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా ఈనెల 4న మంత్రి హరీశ్‌రావుతో కలిసి కోనాయిపల్లిలోని శ్రీవారిని దర్శించుకున్నారు. రెండు అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన నామినేషన్లను స్వామివారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామివారి సమక్షంలో నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు.

### హరిహరుల చెంత పూజలు..

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్దన్‌రెడ్డి హరిహరాదులు ఒక్కరేనని నమ్ముతారు. హరిహరాదుల మధ్య తారతమ్యం లేదని భావించే జనార్దన్‌రెడ్డి బిజినేపల్లి మండలంలోని వట్టెం శ్రీ వేంకటేశ్వర స్వామివారి చెంత ఒక నామినేషన్ సెట్, నల్లమల అడవుల్లో కొలువైన ఉమామహేశ్వరస్వామి ఆలయంలో మరో సెట్‌కు పూజలు చేయిస్తారు. అనంతరం తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకొని కార్యకర్తలతో కలిసి నామినేషన్‌ను దాఖలు చేయడం ఆనవాయితీగా మార్చుకున్నారు. ఈ సెంటిమెంట్‌ను నమ్మే ఆయన 2014, 2018 ఎన్నికల్లో విజయం సాధించారు. ఇదే సెంటిమెంట్‌తో బుధవారం ఆయన నామినేషన్ దాఖలు చేశారు.

### కారెక్కి సీదా అసెంబ్లీకి..

స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి తన పాత కారంటే ఎంతో మక్కువ. దాదాపు నాలుగు దశాబ్దాల నుంచి ఆయనకు ఆ అంబాసిడర్‌తో ప్రత్యేక అనుబంధం ఉన్నది. ఎన్నికల్లో నామినేషన్ వేసేందుకు ఆ కారులోనే వెళ్లడం ఆయనకు సెంటిమెంట్‌గా మారింది. రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో అంటే 1984లో తన కూతురు అరుణారెడ్డి పేరిట లక్ష్మి ఆటోఫైనాన్స్ టికెట్ డ్రాలో అంబాసిడర్ కారును గెలుచుకున్నారు. ఆ కారును ఆయన సెంటిమెంట్‌గా భావించి 7007 నంబర్ తీసుకున్నారు. ఇప్పటివరకు ఏడుసార్లు ఇదే వాహనంలో వెళ్లి నామినేషన్ వేసిన ఆయన ఆరుసార్లు గెలుపొందారు. ఈనెల 4న ఇదే కారులో వెళ్లి నామినేషన్ కూడా వేశారు. తన గెలుపులో అంబాసిడర్ కారు ఓ భాగమైపోయిందని చెబుతున్న స్పీకర్ పోచారం ఈసారి కూడా గెలుపు తనదేననే ధీమాతో ఉన్నారు.





నామినేషన్ వేసేందుకు అచ్చొచ్చిన కారులో బయలుదేరుతున్న పోచారం

### ప్రజల సాక్షిగా సంతకం

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి 2001లో జడ్పీటీసీగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన నాటి నుంచి ఓ సెంటిమెంట్‌ను నమ్ముతున్నారు. అత్తగారి ఊరైన రామాయంపేటలోని కోనాపూర్ ప్రజల సాక్షిగా నామినేషన్ పత్రాలను నింపడం ఆమె సెంటిమెంట్. 2001లో రామాయంపేట జడ్పీటీసీగా గెలుపొందినప్పటి నుంచి ఈ సెంటిమెంట్‌ను నమ్ముకొని 2004, 2014, 2018ల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తాజా ఎన్నికల్లోనూ ఈనెల 7న నామినేషన్ దాఖలు చేసిన పద్మాదేవేందర్ రెడ్డి ఇదే ఆనవాయితీని పాటించారు. కోనాపూర్‌లోని పోచమ్మ, ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకున్నారు. ఆపై ఎమ్మెల్సీ శేరి సుభాశ్ రెడ్డి సమక్షంలో మెదక్‌లో నామినేషన్‌ను దాఖలు చేశారు.



ఏడుపాయల దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

### మనమే నంబర్ 1



## 'హై'టీ ఎగుమతులు మూడింతలు!

తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఐటీ ఎగుమతులు మూడు రెట్లు పెరిగాయి. దేశంలోనే ఐటీరంగం పెట్టుబడులకు తెలంగాణ కేంద్రంగా మారింది. జిల్లా కేంద్రాలు, ద్వితీయ శ్రేణి పట్టణాలకు కూడా సాఫ్ట్‌వేర్ కంపెనీలు వస్తున్నాయి. ఐటీ రంగ ప్రాధాన్యాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఐదేండ్లకోసారి ఐటీ పాలసీలను రూపొందించి అమలు చేస్తున్నది. తెలంగాణ ఏర్పాటు సమయంలో 3 స్టార్టప్ ఇంక్యుబేటర్లు, 200 స్టార్టప్‌లు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం 77 ఇంక్యుబేటర్లు, 7 వేలకు పైగా స్టార్టప్‌లు ఉన్నాయి. టీ హబ్, టీహబ్ 2.0, టీవర్క్స్, వీహబ్, టీఎస్ ఐసీ, రిచ్ వంటి ఇంక్యుబేటర్లను రాష్ట్రప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తున్నది.

**తొమ్మిదిన్నరేండ్లలో ఐటీ ఎగుమతుల్లో మార్పు ఇది**

2014: రూ.66,276 కోట్లు
2023: రూ.2,41,275 కోట్లు
పెరుగుదల 264%

**విశేషం:** పారిశ్రామిక పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామంగా నిలిచింది. తొమ్మిదిన్నరేండ్ల వ్యవధిలో రాష్ట్రానికి 23 వేలకు పైగా పరిశ్రమలు క్యూ కట్టాయి. అంతర్జాతీయ ఐటీ, ఎలక్ట్రానిక్, ఫార్మా కంపెనీలు దేశంలో తమ శాఖలను ప్రారంభించేందుకు పరిశీలిస్తున్న తొలి మూడు ప్రాథమ్య రాష్ట్రాల్లో తెలంగాణ పేరు కచ్చితంగా ఉంటున్నది.

### తెలంగాణ కేంద్రంగా ఐటీ ఎగుమతుల విలువ కోట్లలో..

| | |
|---|---|
| 2014-15 | 66,276 |
| 2015-16 | 75,070 |
| 2016-17 | 85,470 |
| 2017-18 | 93,442 |
| 2018-19 | 1,09,219 |
| 2019-20 | 1,28,807 |
| 2020-21 | 1,45,522 |
| 2021-22 | 1,83,569 |
| 2022-23 | 2,41,275 |



### షహర్ కీ బాత్

### తాగునీటి తిప్పలు తప్పినయ్...



తెలంగాణ ఏర్పడక ముందు మంచినీళ్ల కోసం రోజంతా పడిగాపులు కాసేది. పండక్కో, పబ్బానికో సుట్టాలింటికి పోదామంటే.. నీళ్లు ఎప్పుడొస్తయో అని బెంగపడేది. కండ్లల్ల ఒత్తులేసుకొని నీళ్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది. వాళ్లు మా ఇంటికి వచ్చినా నీళ్లు సరిపోక ఇబ్బంది ఉండేది. ఇగ దావత్‌లు చేసుకున్నప్పుడు నీటి తిప్పల గురించి చెప్పనక్కర్లేదు. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ హయాంలో నీటిగోస తీరింది. ఇప్పుడు ప్రభుత్వం పుష్కలంగా నీటిని సరఫరా చేస్తున్నది. గోదావరి జలాలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి తాగునీటిని అందిస్తున్నరు. సార్‌నే మళ్లా ఆదరించి అభివృద్ధికే ఓటెయ్యాలని కోరుతున్న.

*- దేశపాగ శోభ, కంటోన్మెంట్*

### మైనారిటీల సంక్షేమానికి భరోసా..




మైనారిటీల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషిచేసిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆరే. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే అభివృద్ధి మందగిస్తుందని, శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని తప్పుడు ప్రచారం చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం పకడ్బందీ నిర్ణయాలు తీసుకొన్నది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టింది. హైదరాబాద్‌లో శాంతి, సామరస్యాన్ని కొనసాగించేందుకు కేసీఆర్ కంకణబద్ధుడై పనిచేస్తున్నారు. మైనారిటీల సంక్షేమమే కాకుండా ప్రజలందరి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. షాదీముబారక్ ద్వారా ఆడబిడ్డల పెండ్లిళ్లకు సాయం అందిస్తున్నారు. టీ ప్రైడ్‌లో భాగంగా మైనారిటీ నిరుద్యోగ యువతకు వాహనాలు అందజేసి స్వయం ఉపాధి కల్పించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దారు. హైదరాబాద్‌ను అత్యంత వేగంగా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలి. మళ్లొక్కసారి కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలి.

**- సర్దార్ నరేందర్‌సింగ్, అమీర్‌పేట గురుద్వారా స్టేట్ సెక్రటరీ**

## చారిత్రక సంపద చెక్కు చెదరకుండా..

తెలంగాణలో పర్యాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తున్నది. నిత్యం వేలాది పర్యాటకులు రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ప్రధానంగా హైదరాబాద్‌లోని చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, గోల్కొండ కోట, తారామతి బారాదరి, మక్కా మసీద్‌లాంటి చారిత్రక కట్టడాలను చూసేందుకు ఎక్కువమంది ఆసక్తిని చూపిస్తారు. దీంతో ఈ చారిత్రక సంపద శిథిలావస్థకు చేరకుండా పరిరక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నది. అందులో భాగంగా గోల్కొండ వద్ద ఉన్న కుతుబ్ షాహీ సెవెన్ టూంబ్స్‌కు రంగులు వేసి మెరుగులు దిద్దుతున్నది.





# ఊరూరా విద్యుత్ కాంతులు

*వ్యవసాయానికి పెట్టింది పేరైన నిర్మల్ ప్రాంతంలో ఉమ్మడి రాష్ట్రంలో బోర్లే జీవనాధారం. పక్కనే గోదావరి, స్వర్ణ, గడ్డెన్న-వాగులున్నా.. సాగునీరు అందని దుస్థితి. బీఆర్ఎస్ పాలనలో, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సారథ్యంలో నిర్మల్ ప్రగతి పథంలో పయనిస్తున్నది. సాగునీటి ప్రాజెక్టులు వేగంగా పూర్తవుతుండగా.. ఇప్పటికే మిషన్ కాకతీయ ఫలితాలు అందుతున్నాయి. కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణంతో కరెంటు కోతలకు చెక్ పడింది.*

*1952 సంవత్సరం నుంచి నిర్మల్ నియోజకవర్గ రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. ఇప్పటివరకు 16 సార్లు ఎన్నికలు జరిగాయి. తెలంగాణ వచ్చాక కేసీఆర్ ప్రభుత్వం నూతన జిల్లాలు ఏర్పాటు చేయడంతో నిర్మల్ నియోజకవర్గం జిల్లా కేంద్రమయ్యింది. నర్సాపూర్(జి), నిర్మల్ అర్బన్, సోన్, కొత్త మండలాలు ఏర్పడ్డాయి. ఇటీవల పొన్కల్, బీరవెల్లిలను నూతన మండలాల జాబితాలో చేర్చారు.*



పట్టణంలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టం

■ ఏరియల్ వ్యూ : నిర్మల్

- కొత్త సబ్ స్టేషన్లతో కరెంటు కోతలకు చెక్
- రూ.వేల కోట్లతో నిర్మల్ సమగ్రాభివృద్ధి
- హ్యాట్రిక్ దిశగా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కూచాడి శ్రీహరి రావుపై బీఎస్పీ అభ్యర్థిగా పోటీ చేసిన అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలిచారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి రాష్ట్ర గృహ నిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2018లో బీఆర్ఎస్ నుంచి రెండో సారి విజయం సాధించారు. నిర్మల్ పట్టణం, నియోజకవర్గం, నిర్మల్ జిల్లాను అంచెలంచెలుగా అభివృద్ధి చేశారు. పట్టణంలో సభలు, సమావేశాల నిర్వహణ కోసం రెండు వేల మంది ప్రజలు కూర్చునేందుకు వీలుగా రూ.5 కోట్లతో బీఆర్ అంబేద్కర్ భవనాన్ని నిర్మించారు. రూ. కోటితో మత్స్య శాఖ భవనం, రూ.5 కోట్లతో ముస్లింలకు చించోలిలో ఈద్గా ప్రార్థన మందిరం, ఆర్‌అండ్‌బీ ద్వారా రూ. 194 కోట్లతో 313 కిలో మీటర్ల మేర రహదారులు, రూ.94 కోట్లతో 25 వంతెనలు నిర్మించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 13 పనులకు రూ.1,062.29 కోట్లు ఖర్చు చేశారు. సోన్ మండలంలోని బొప్పారంలో రూ.1,160 కోట్లతో 400 కేవీ సబ్‌స్టేషన్, రూ.1,182.15 కోట్లతో 16 సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశారు. దేవాదాయ శాఖ ద్వారా రూ. 105 కోట్లతో 628 ఆలయాల అభివృద్ధి, రూ.17.65 కోట్లతో 4044 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. 73 మహిళా సంఘాలకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయించారు. రూ.10 కోట్లతో ఫుట్‌పాత్‌ల నిర్మాణం, రూ. 46 లక్షలతో 150 అడుగుల జాతీయ జెండాను ఏర్పా టు చేశారు. రూ.5.18 కోట్లతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి పట్టణాన్ని విద్యుత్ వెలుగులతో నింపారు.

... రాంపెల్లి నరేందర్

### రూ.68.17 కోట్ల రైతుబంధు

2022-23 సంవత్సరానికి 60,809 మంది రైతులకు రూ.68.17 కోట్ల రైతుబంధు సాయం అందించారు. రూ. 300 కోట్లతో ఆయిల్ పామ్ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. రూ.714 కోట్లతో ఏర్పాటు చేసిన లక్ష్మీనరసింహ స్వామి ఎత్తిపోతలతో 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది. రూ.396 కోట్లతో నిర్మల్ పట్టణ సమగ్రాభివృద్ధి పనులు, రూ.166 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం కొనసాగుతున్నది.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు